## గిర్దావర్ అన్వేష్‌పై బదిలీ వేటు

దుండిగల్, ఏప్రిల్ 30 : గండి మైసమ్మ– దుండిగల్ మండలం గిర్దావర్ (ఆర్ ఐ) అన్వేష్ పై బదిలీ వేటు పడింది. కొన్ని నెలలుగా ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న అన్వేష్‌పై పలు ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వ భూములను కాపాడటంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారని, భూ కబ్జాదారులతో మిలాకత్ అయ్యారనే ఆరోపణలు లేకపోలేదు. ఈ నెల 22న మండల పరిధిలోని డి.పోచంపల్లి, సర్వేనం.120 లో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములపై పేట్రేగుతున్న భూ కబ్జాదారులు పేరిట శీర్షిక ప్రచురితమైన విషయం విదితమే. అదేరోజు ప్రభుత్వ స్థలంలో వెలసిన ఓ నిర్మాణానికి సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేసిన గిర్దావర్ తిరిగి తన ఫిర్యాదును వాపస్ తీసుకోవడంపై ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించారు. మేడ్చల్ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన గిర్దావర్లతో పాటు పలువురు సీనియర్ అసిస్టెంట్లను కలెక్టర్ గౌతమ్ బుధవారం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గండి మైసమ్మ – దుండిగల్ మండలం గిర్దావర్ అన్వేష్‌ను మూడు చింతలపల్లి మండలానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అక్కడ గిర్దావర్‌గా పనిచేస్తున్న రజనీకాంత్‌ను గండి మైసమ్మ– దుండిగల్ మండలానికి బదిలీ చేశారు. కాగా కేవలం కొద్ది కాలం పాటు మాత్రమే ఇక్కడ పనిచేసిన అన్వేష్ పలు ఆరోపణలతో బదిలీ కావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# గొప్ప సంఘ సంస్కర్త బసవేశ్వరుడు




బసవేశ్వరుడి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్ : సామాజిక చైతన్యాన్ని పెంపొందించిన గొప్ప సంఘ సంస్కర్త బసవేశ్వరుడని బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీ బసవేశ్వర చౌక్ వద్ద వీరశైవ లింగాయత్ సమా జం ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వరుడి జయంతి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై బసవేశ్వర విగ్రహానికి పూలమాల వేసి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేశ్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీ నివాస్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, శేషాచారి, భాస్కర్ రెడ్డి, టీఎస్ఐసీసీ కాలనీ అధ్యక్షుడు చెక్క సురేశ్, సాయిబాబా, నేతి రాజ, వీరశైవ లింగాయత్ సంఘం అధ్యక్షుడు నాగరాజ్ గౌడ, గౌరవాధ్యక్షులు ప్రకాశ్, రుద్ర కుమార్ ,అమర్ నాథ్,వీరశెట్టి, బస్వ రాజు, బ ద్రప్ప, శరణప్ప, రమేశ్, సోమశేఖర్ పాల్గొన్నారు

**షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో....**

గాజుల రామారం డివిజన్ పరిధి, మహాదేవపురంలోని షిరిడి సాయిబాబా ఆలయం 13వ వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలోసీనియర్ బీఆర్ఎస్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేశ్ ,సుంకరి చందు, సాయిబాబా, దూలప్ప, శివ నాయక్, ప్రసాద్, జునైద్, ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, ప్రసాద్, రంగారావు, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.



సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

## ఆశ్రమంలో గుర్తుతెలియని బాలుడు



దుండిగల్, ఏప్రిల్ 30 : గుర్తుతెలియని బాలుడిని దుండిగల్ పోలీసులు చేరదీసి బాలుర ఆశ్రమంలో అప్పగించారు. సీఐ సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. 4–5 ఏండ్లు ఉన్న గుర్తు తెలియని బాలుడు బుధవారం ఉదయం దుండిగల్ లోని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ఎగ్జిట్ – 5 వద్ద ఒంటరిగా, దీనంగా కనిపించడంతో అటుగా పెట్రోలింగ్‌కు వెళ్లిన పోలీసులు చేరదీసి పీఎస్ కు తీసుకువచ్చారు. బాలుడిని తన తల్లిదండ్రులకు అప్పగించేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ బాలుడు మాట్లాడక పోవడంతో అల్వాల్‌లోని ఆశ్రమానికి అప్పగించారు. అయితే బాలుడి వివరాలు తెలిసినవారు ఎవరైనా ఉంటే దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. 7780553785,8712568303 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.












# యూనిక్ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

దుండిగల్ : ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో కుత్బుల్లాపూర్ సర్కిల్, చింతల్ లోని యూనిక్ హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొత్తం 150 మంది పరీక్ష రాయగా 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. కే రిషిక 588 సాధించి టాపర్‌గా నిలిచింది. సాగర్‌కుమార్ 586, దుర్గా పూజ 581 మార్కులు సాధించి తర్వాత స్థానాల్లో నిలిచారు. కరస్పాండెంట్ శివయ్య, ప్రిన్సిపాల్ నాగభూషణం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. శివయ్య మాట్లాడుతూ.. తమ పాఠశాల నుంచి 150 మంది ఈ ఏడాది పరీక్షలు రాయగా 52 మంది 550 నుంచి 580 మార్కులు, 52 మంది 500 నుంచి 550, 98 మందికి 500 మార్కులు వచ్చాయన్నారు. విద్యార్థుల శ్రమ అధ్యాపకుల కృషి ఫలితంగానే సాధించినట్లు హర్షం వ్యక్తం చేశారు.



కే రిషిక



సాగర్ కుమార్



దుర్గా పూజ



విద్యార్థులను అభినందిస్తున్న యూనిక్ హైస్కూల్ కరెస్పాండెంట్ శివయ్య, ప్రిన్సిపాల్ నాగభూషణం



## జిల్లా దవాఖానలో సమీక్షా సమావేశం

కొండాపూర్ : రంగారెడ్డి జిల్లా దవాఖానలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ హాస్పిటల్స్ కో – ఆర్డినేషన్ సమావేశాన్ని డీసీహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ అనురాగిణి రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ చంద్ర కృష్ణ, ఏహెచ్ వనస్థలిపురం, సీహెచ్‌సీలు చేవెళ్ల, రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం, హయత్ నగర్, ఆమనగల్, మహేశ్వరం దవాఖానల మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. తాగునీరు, విద్యుత్ కొరతలు , పవర్ బ్యాక్ అప్ ఏర్పాటు, ఫైర్ సేఫ్టీ సిస్టం, మందుల అందుబాటు, పరిశుభ్రత , ఆరోగ్యశ్రీ, బయోమెట్రిక్ విధానం అంశాలపై చర్చించినట్లు డీసీహెచ్ఎస్ పేర్కొన్నారు.



జగద్గిరిగుట్ట : ఆధ్యాత్మికతో శాంతి నెలకొలాలని ఎమ్మెల్యే వివేకానంద ఆకాంక్షించారు. జగద్గిరిగుట్టలోని ఆలయాల్లో పరశురామ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పూజలు చేశారు. భూదేవిహిల్స్‌లోని మహాలక్ష్మి ఆలయంలో అక్షయతృతీయ వేడుకల్లో పాల్గొన్నారు . కార్పొరేటర్ జగన్, జిల్లా ఫిషరీస్ కో –ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, అశోక్, త్రివేణి, రామకృష్ణ, రాంగోపాల్ సింగ్, సునీల్ సింగ్, సౌరవ్, రాజేశ్, ఐపీ సింగ్ పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ కాలనీ : కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్, శ్రీలా పార్క్ ప్రైడ్‌లోని శ్రీ మదలర్మేల్ మంగ, పద్మావతి సమేత శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. బుధవారం 108 కలశములతో ఏకాదశ ఫలరస స్నాపన, శ్రీవార్ల రాయబార మహోత్సవం పూజలు జరిగాయి.


**PUBLIC NOTICE**

Under the instructions of my client, Smt Husena Bee W/o Modin Sab R/o H.No. 28-612/1, Sai Baba Nagar, VTC, Surararam, IDA Jeedimetla, Medchal-Malkajgiri Dist , this notice is hereby given to the general public that my client is owner of House Bearing No. 28-612/1, (PTIN No. 1150301340) together with land admeasuring 80 Sq.Yds in Sy.No.48, situated at Sai Baba Nagar, Gajula Ramaram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist having purchased the same vide Regd. Sale Deed bearing no. 27201 of 2024 dated 25.10.2024 from Smt Puthli Begum W/o MD.Khaja Miyaand he same is Registered at SRO Quthbullapur It is informing that **my client is intending avail loan from Tata Capital Ltd by depositing original title deeds of the above mentioned property.**

If any person/s orinstitutionis having any valid objections, interest, right, claims or title over the property mentioned herein above, they may contact the undersigned with all the relevant supporting documents within a period of 7 days from the date of this notice; failing which my clients, will proceed with the transaction and objections if any;received thereafter, will not be considered.

**Sd/- K3R Associates**
**K.RAMRATAN REDDY, Advocate**
A13, Vikrampuri Colony, Secundrabad,
**040-35051113,** Email:k3r.advocate@gmail.com




కేపీహెచ్‌బీ కాలనీ : కేపీహెచ్‌బీ కాలనీలో శ్రీ ఆది శంకరాచార్య భక్తమండలి ఆధ్వర్యంలో ఆది శంకరుడి జయంతి ఉత్సవాలు సాగుతున్నాయి. ఉత్సవానికి ముఖ్యఅతిథులుగా కార్పొరేటర్ శ్రీనివాసరావు విచ్చేసి పూజలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు.. బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు ప్రవచనం ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నిర్వాహకులు శేఖర్ రెడ్డి, కోదండరామయ్య పాల్గొన్నారు.

## పదిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



ఎం. శివ నందిని (563)



పి.రితిక (558)

బాలానగర్ : పదోతరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బాలానగర్ మండలం పరిధిలో 314 మంది పరీక్షలకు హాజరు కాగా 243 మంది ఉత్తీర్ణులయ్యారు. హస్మత్‌పేట జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎం.శివనందిని 563 సాధించి మండల టాపర్, పి.రితిక 558 సాధించి రెండో స్థానం, బాలానగర్ మండల జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన పి.ప్రజ్వలిక 543 సాధించి తృతీయ స్థానం నిలబెట్టుకున్నది. బాలానగర్, హస్మత్ పేట, బబ్బుగూడ, సనత్‌నగర్‌లో తెలుగు, ఇంగ్లిష్ మీడియంలలో కలిపి మొత్తం 243 ఉండగా 182 మంది బాలికలు, 132 బాలురు ఉన్నారు.

### బాలానగర్ మండలంలో 84.93 శాతం ఉత్తీర్ణత

బాలానగర్ జడ్పీహెచ్ఎస్‌లో 73 మంది ఉండగా వారిలో 62 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలానగర్ హై స్కూల్ 84.93 శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఈఓ హరిచంద్ర తెలిపారు. హస్మత్‌పేట పాఠశాలలో 65 మంది విద్యార్థులు ఉండగా 50 మంది ఉత్తీర్ణులయ్యారు. బబ్బుగూడ పాఠశాలలో 35 మంది ఉండగా 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. సనత్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 24 మంది ఉండగా 18 మంది ఉత్తీర్ణులయ్యారని మండల విద్యాశాఖ అధికారి హరిచంద్ర పేర్కొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి కృషి



జిల్లా లేబర్ కమిషనర్ సమక్షంలో అగ్రిమెంట్ పత్రాలను మార్చుకుంటున్న మదన్ గౌడ్, పరిశ్రమ యాజమాన్యం

దుండిగల్ : కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నారు. జీడిమెట్ల ఇండస్ట్రీ ఏరియాలోని ఎయిర్‌లైన్స్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మిక యూనియన్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న మదన్ గౌడ్ బుధవారం యాజమాన్యంతో చర్చించి మెరుగైన వేతన ఒప్పందం కుదిర్చారు. జిల్లా లేబర్ కార్యాలయంలో కమిషనర్ శ్యాం సుందర్ జాజు సమక్షంలో అగ్రిమెంట్ పత్రాలను మదన్ గౌడ్, పరిశ్రమ యాజమాన్యం పరస్పరం మార్చుకున్నారు. దీంతో కార్మికులకు ప్రతినెలా ఇప్పుడున్న వేతనంతో పాటు అదనంగా రూ.10,600 దక్కనున్నది.

ప్రతి సంవత్సరం రెండు జతల బూట్లు, యూనిఫాంలు, సంవత్సరానికి రూ.10 వేల చొప్పున గిఫ్ట్ రూపంలో మూడేండ్లకు రూ.30 వేలు చెల్లించబడుతుందనీ,హెల్త్ ఇన్సూరెన్స్ పరంగా ప్రతి ఉద్యోగికి రూ.2 లక్షల కవరేజ్‌తో పాటు దవాఖాన ఖర్చులు రూ.2 లక్షలు మించి నపక్షంలో కంపెనీ భరించాల్సి ఉండేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. కార్యక్రమంలో కంపెనీ సూపరింటెండెంట్ రవికుమార్,యూసఫ్ , కార్మిక యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు సుభాష్ ,రామ్ బాబు, ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు రమేశ్, శ్రీనివాస్ , కోశాధికారి నరసింహారెడ్డి , కమిటీ సభ్యులు సత్యనారాయణ, వైకుంఠరావు, మధు పాల్గొన్నారు.

# రాతిని తొలిచి..ప్లాట్లుగా మలిచి



బాచుపల్లి రాజీవ్‌గాంధీ నగర్ లోని సర్వేనం. 294లో రాతిగుట్టను తొలిచి చదును చేసిన దృశ్యం

దుండిగల్ : కాదేది కబ్జాకు అనర్హం.. అన్న రీతిలో అక్రమాలు కొనసాగుతున్నాయి. బాచుపల్లి మండల పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో.. రోజురోజుకూ ఇండ్ల స్థలాలకు డిమాండ్ పెరుగుతుండడంతో ఇక్కడి ప్రభుత్వ భూములపై అక్రమార్కుల కన్ను ఇంకేముంది అది బండనా..? కొండనా..! అనేది చూడకుండా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఇదే తరహాలో కొందరు సర్వేనం. 294 రాజీవ్ గాంధీ నగర్ లో తమ వద్ద ఉన్న ఓ పాత పట్టాను అడ్డుపెట్టుకొని ఏకంగా రాతి గుట్టను తొలిచి నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించడం స్థానికులను విస్మయానికి గురిచేస్తున్నది. కొన్ని రోజులుగా ఈ తతంగం నడుస్తున్న అధికారులు ఎందుకు పనులను నిలిపి లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అసలు వారి దగ్గర ఏ పత్రాలు ఉన్నాయంటూ అధికారులు ఉపేక్షిస్తున్నారో తెలియడం లేదని పలువురు వాపోతున్నారు. రాతిగుట్టను తొలిచి చదును చేయడం నిబంధనలకు విరుద్ధమేనని పేర్కొంటున్న అధికారులు వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. వారి వద్ద ఉన్న పత్రాలు కంటే మిక్కిలి ప్రభుత్వ భూమిని చదువు చేస్తున్న ఎందుకు ఉపేక్షిస్తున్నారో.. తెలుపాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది ఏమైనా ప్రభుత్వ స్థలాన్ని హారతి కర్పూరంలా కాజేస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



మాదాపూర్ : ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సినిమాటోగ్రఫీ, న్యాక్ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. న్యాక్ లో బుధవారం లేబరేటరీ ప్రారంభోత్సవంతో పాటు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. 23 వేల మందికి శిక్షణ పూర్తి చేయడమే కాకుండా ప్లేస్మెంట్ కల్పించినట్లు తెలిపారు. తెలంగాణ నుంచే కాదు కేరళ, అసోం, ఆఫ్ఘనిస్తాన్, ఒడిశా కు సంబంధించిన విద్యార్థులకు న్యాక్ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విజయ్‌ను ప్రేరణగా తీసుకోవాలి

దుండిగల్ : విజయ్ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ ఇతరులకు ప్రేరణగా నిలుస్తున్నాడని బాచుపల్లి సీఐ ఉపేందర్ అన్నారు. వరంగల్ జిల్లాకు చెందిన అంధయువకుడు విజయ్ బుధవారం సాయంత్రం బాచుపల్లి పీఎస్‌ను సందర్శించాడు. ఎవరిపై ఆధారపడకుండా జీవితం కొనసాగిస్తున్న విషయాన్ని సీఐకి తెలుపగా అభినందించి, శాలువాతో సన్మానించారు. విజయ్ బ్రెయిలీ లిపిని నేర్చుకోవడంతో పాటు కీ చైన్లపై కస్టమర్ల పేర్లు రాస్తూ విక్రయించడం ద్వారా గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అభినందనీయమన్నారు. అతనిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని స్టాఫ్‌కు పరిచయం చేశారు. విజయ్ ఆత్మవిశ్వాసంతో ప్రేరణగా నిలుస్తాడన్నారు. కంటి చూపు లేకపోయినా ప్రకాశవంతమైన జీవితాన్ని అనుభవించు వచ్చు అని విజయ్ నిదర్శనంగా నిలుస్తాడన్నారు.



విజయ్‌ని అభినందిస్తున్న సీఐ ఉపేందర్

## లవకుశ ఉత్సవాలకు రండి



బాలానగర్ : జూన్ 1 నుంచి 10వ వరకు అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు, అయోధ్య తరఫున నిర్వహించదలచిన ఉత్సవాలకు హాజరుకావాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్‌కు అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ మహత్ బుధవారం శోభన కాలనీలోని కార్పొరేటర్ కార్యాలయంలో ఆయనను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

### నేడు ఉచిత వైద్యశిబిరం

బాలానగర్ : ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధి, భవాని నగర్‌లో నందక వైద్యశాల వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. మే 1 గురువారం ఉదయం 9 గంటల నుంచి నిర్వహించే శిబిరంలో దంత, కంటి పరీక్షలు, ఫుల్ బాడీ చెకప్ నిర్వహిస్తారని తెలిపారు. బస్తీ వాసులందరూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


**PUBLIC CAUTION NOTICE**

The General Public are hereby informed that my clients namely **Smt. KRANTHI SUDHA** D/o. SANTHI SUDHA Y and **2. Smt. SANTHI** D/o. Y.BABJI both are Resident of U.S.A. and Permanent Address: House on Plot No.78, BSP Colony, Kalyan Nagar, Hyderabad-500018, Telangana and previously as on 13-11-2024 Both Clients are Jointly appointed ATTORNEY namely **P.BABU RAO** S/o. P.DHARMA RAO Resident of Flat No.402, Swagruha Apartment, Moti Nagar, Hyderabad and also Executed NOTARIZED POWER OF ATTORNEY at USA and subsequently said POWER OF ATTTORNEY was validated Vide File No.10341/IMP/2024, Dated 30/11/2024 at District Registrar Office Medchal-Malkajgiri District, Telangana State and the said Power of Attorney given for Bank Loan Purpose at CAN FIN HOMES LIMITED (CFHL) and it's related other works pertaining to the Property bearing House No.1-60/30/1/135 (PTIN No.1119923238), Land Area admeasuring 105.34 Sq. yards, Situated at Anjaiah Nagar of "GACHIBOWLI VILLAGE", Serilingampally Mandal & GHMC, Ranga Reddy District, Telangana State, India and subsequently Registration work also completed the above said Property in Favour our Client Names by executing the Registered SALE DEED Vide document No.1430/2025, dated 31-01-2025 at concerned registration office.

However My Clients hereby Intimating to the GENERAL PUBLIC that the said Our Clients hereby CANCELLING PERMANENTLY of the above said given POWER OF ATTORNEY to Mr.P.BABU RAO (Attorney) and the said POA is NULL & VOID. Hence ANY PERSON / ANY ORGANIZATION Can not do any type of Transaction/s like LEASE/ SUB-LEASE / MORTGAGE / ANY TYPE OF OTHER TRANSACTIONS with above said our Previous ATTORNEY Mr.P.BABU RAO, If any one commits any Transaction with him and all such transactions are with their OWN RISK and My Clients are not LIABLE or RESPONSIBLE in any manner for such type of Transaction/s with Mr.P.BABU RAO relevant to the said property. If any suspicious transactions made by any person / organization in the General Public, in such case they need face the LEGAL CONSEQUENCES as per Court of Law.

**Sd/- S.VENKAT RAO M.Com., LL.B., ADVOCATE**
Plot No.1, KONDAPUR "x" ROAD,
SERILINGAMPALLY, HYDERABAD.
**Cell: 9848247466.**